## రాజేంద్రనగర్ కాంగ్రెస్ టికెట్ కోసం ఏడు దరఖాస్తులు

**శంషాబాద్ ఆగస్టు26,ప్రభాతవార్త :**
రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజవర్గం నుండి పోటీ చేయడానికి ఏడుగురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.టికెట్ ఆశిస్తున్న వారు దరఖాస్తులను గాంధీభవన్‌లో సమర్పించారు.పిసిసి ప్రధాన కార్యదర్శి ముద్దగొని వేణుగౌడ్,మరో ప్రధాన కార్యదర్శి బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,మహిళా నాయకురాలు పిసిసి ప్రధాన కార్యదర్శి ఉజ్మా షాకీర్, కస్తూరి నరేందర్ ముదిరాజ్,ముంగి జైపాల్ రెడ్డి,జల్లపల్లి నరేందర్,సదాలక్ష్మీ,తాము రాజేంద్రనగర్ బరిలో ఉంటామని తమకు టికెట్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తూ చేసుకున్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండడంతో సమర్థవంతుడైన నాయకుడిని రంగంలో దింపాలని పార్టీవర్గాలు యోచిస్తున్నట్లు సమాచారం.





## దళిత గిరిజనులను ఆర్థికంగా ముందుకు తీసుకొస్తాం

-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు చట్టబద్దత కల్పిస్తాం

-తెలంగాణ ప్రదేశ్ కమిటి సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క్



**శంకర్‌పల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త**
దళిత గిరిజనులు అర్దికంగా ముందుకు తీసుకువచ్చేందుకు ప్రణాళికలను తీసుకువస్తామని తెలంగాణ ప్రదేశ్ కమిటి సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో శనివారం ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను ఏఐసిసి అధ్యక్షుడు మల్లీఖార్జున్ ఖర్గే,టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేతుల మిదుగా అవిష్కరించారు.కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, సంపత్‌కుమార్, హన్మంత్‌రావు, ఎ.చంద్రశేఖర్, షబ్బీర్ ఆలీ, చల్లా నర్సింహరెడ్డి, సిరిసిల్లా రాజయ్య, సితక్క, రాములునాయక్, జానారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కె.పుష్పలీల, వంశీచందర్‌రెడ్డి,ప్రతీం, బాలునాయక్,జగ్గారెడ్డి ఉత్తంకుమార్‌రెడ్డిలతో కలిసి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వెసి వివాళులర్పించారు.ఈ సందర్బంగా తెలంగాణ ప్రదేశ్ కమిటి సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బడ కంపనీలు తీసుకున్న దళితుల భూములను వెనుకకు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల ప్రాంతం అత్యంత ఇష్టమైన ప్రాంతంగా చేప్పుకోవచ్చని, గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎల్‌పి నాయకుడుగా చేవెళ్ల సెంటిమెంటతో పాదయాత్రను చేపట్టి విజయం సాధించారన్నారు. చేవెళ్ల పరిసర ప్రాంతాలకు సాగునీరు,త్రాగు నీరును అందించేందుకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 38 వేయిల కోట్ల రూపాయలతో నిర్మించాలని నిర్ణయించామన్నారు. పది కోట్ల రూపాయలతో సర్వే కూడ చేశామని,కేవలం అంబ్కేదర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పేరుందని, అధికారంలోకి రాగానే సిఎం కెసిఆర్‌ను తుంగలో తోక్కాడన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత పథకం ద్వారా కూడ నీళ్లు తీసుకురావడానికి నిధులు కూడ మంజూరు చేశామన్నారు.లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును చేపడుతామని, ప్రాజెక్టును కడితేనే ఓట్లు అడుగుతామని చేప్పిన సిఎం మాట తప్పాడన్నారు. నీళ్లు,నిధుల కోసం మంజూరు చేసిన నిధులు ఖర్చు చేశారు, కాని నీళ్లు మాత్రం రాలేవన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీని అదరించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంపై తీరుగుబాటుకు సిద్దంగా ఉండాలన్నారు. దళితులకు మూడు ఎరకరాలు, దళితబందు వస్తుందని మోసం చేశారన్నారు. దళితుల అభివృద్దికి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణి చేసిందని, పేద ప్రజలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం భూములను పంచితే తెలంగాణ ప్రభుత్వం పేదల నుండి భూములను గుంజుకుని అత్యంత దనవంతులైన బడా కంపనీలకు దారాదత్తం చేస్తున్నారు. భూములు ఇవ్వకుండా, డబుల్ బేడ్ రూంలు ఇవ్వకుండా, దళితులకు నిదులు వెచ్చించకుండా నాశనం చేస్తున్నాడని గ్రహించిన జనం తిరుగుబాటుకు సిద్దంగా ఉన్నారన్నారు. దళితులకు వాటాలను ఇవ్వడంతో పాటు రిజర్వేషన్‌లను ప్రకటిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఎం చేస్తామో ప్రకటింస్తామన్నారు. అర్కతల, చందన్‌వల్లి,ఇబ్రహింపట్నం ప్రాంతాల్లో వేయిలాది ఎకరాలను తీసుకుని కంపనీలకు ఏలా ఇస్తారన్నారు. లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే భూములను దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపితే వారి నుండి ఏలా తీసుకుంటారన్నారు. తెలంగాణతో అభివృద్ది సాద్యపడుతుందని ఇచ్చామన్నారు. తెలంగాణ సంపద ప్రజలకు మాత్రమే చేందాలని, దళిత గిరిజనులు చైతన్యం కావాలన్నారు. దళితులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే అత్మగౌరవంతోనే జీవించారన్నారు. చేవెళ్ళలో కాంగ్రెస్ పార్టీ విజయం సాదిస్తే రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధ్యపడుతుందన్నారు.తెలంగాణకు మొదటి ద్రోహి సిఎం కెసిఆర్ అన్నారు. దళితులను మోసం చేసిన ప్రభుత్వంను గద్దెదించాలన్నారు. దళితులకు మూడు ఎకరాలుభూమిని అందిస్తామని చేప్పిన ప్రభుత్వం దళితుల భూములు గుంచుకోవడం ఎంటన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు భూములను అందజేస్తే తెలంగాణ ప్రభుత్వం గుంచుకోవడంపై సిగ్గుచేటన్నారు. దళితులకు, గిరిజనులకు సిఎం కెసిఆర్ ఇచ్చి హమిలు తుంగలో తోక్కాడన్నారు.సిఎం కెసిఆర్ నగరం చుట్టు ఉన్న భూములను దారదత్తం చేస్తూఅమ్ముకుంటున్నారన్నారు. అటవిభూముల్లో ఉన్న గిరిజనులపై దాడులు చేపించిన ఘనత తెలంగాణ ప్రభుత్వంకు దక్కిందన్నారు.తెలంగాణను కాంగ్రెస్‌పార్టీనే ఇచ్చిందని, సోనియా గాంధీ పెట్టిన బిక్షతోబతికిన కెసిఆర్‌ను అప్పుడేజైల్‌లో పెట్టించాల్సిందన్నారు.రంగారెడ్డి జిల్లాలోని విలువైనభూములను ఫార్మ కంపనీలకు దారాదత్తం చేశారన్నారు.కోకపేటలోని భూములను టిఆర్ఎస్ ప్రభుత్వంలో గత పెద్దలు కోనుగోలు చేసి తమ భూములకు విలువలను పెంచుకున్నారన్నారు.తెలంగాణను తాగుబోతులకు అడ్డుగా మార్చారని,ఓటు అనే ఆయుదంతో బిఆర్ఎస్‌కు గుణపాఠం చేప్పాలన్నారు.మద్యం ద్వారా అదాయం పెరిగింది తప్పా అభివృద్ది పెరుగలేదు,జనాభా కూడ పెరుగలేదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలన్నారు. రానన్ను ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీనిఅధికారంలోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు వెంకట్‌స్వామి, టిపిసిసి కార్యదర్శి మదుసూదన్‌రెడ్డి, అధికారం ప్రతినిధి గౌరిశంకర్, నియోజకవర్గ నాయకులు సున్నపువసంతం,షాబాద్ దర్శన్, బీంభరత్,సత్యనారాయణరెడ్డి,దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి,జనావర్దన్‌రెడ్డి,బల్వంత్‌రెడ్డి, ఆగిరెడ్డి,పడాల ప్రబాకర్, మద్దెల శ్రీనివాస్, గుండాల రాములు,శ్రీనివాస్‌గౌడ్,మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# మహేశ్వరం శరవేగంగా అభివృద్ధి

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, తదితరులు.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26, (ప్రభాతవార్త) :**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలోని 2,3,4,5 వార్డులలో 9 కోట్ల 31 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు మంత్రి సబితాఇంద్రారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్‌ల సహకారంతో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు కార్పోరేషన్లు, రెండు మున్సిపాలీటలలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని బడంగ్ పేట్, మీర్‌పేట్ కార్పోరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీల పరిధిలోని 11 చెరువుల్లో సుమారు 47 కోట్లతో సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా మున్సిపాలీటిలో సకల సౌకర్యాలు కల్పించినట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండగా ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ పర్యటనలో ప్రకటించిన 25 కోట్లతో ప్రజల కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆయా కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించినట్లు, అదే స్ఫూర్తితో మహేశ్వరం నియోజకవర్గంలో కూడా ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇళ్లులేని పేదలకు స్వంత ఇంటి కల నేరవేర్చాటానికి గృహాలక్ష్మీ పథకం కింద 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూంలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో ఇల్లు లేని పేదలకు ఇంటి జాగా కూడా ఇస్తున్నాం అని మంత్రి తెలిపారు.

6 కోట్ల 50 లక్షల రూపాయలతో 2 వవార్డు రావిర్యాల పెద్ద చెరువు సుందరికరణ పనులు, 10 లక్షల రూపాయలతో 5 వవార్డులో జగమోని కృష్ణారెడ్డి ఇంటి నుంచి సాకలి ఐలమ్మ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులు, 20 లక్షలతో 5 వవారునడ నందు రజక సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు, 23 లక్షలతో 4, 5వ వార్డులలో స్ట్రోమ్ వాటర్ డ్రైవ్ పనులు, 20 లక్షలతో 4 వవార్డులో పోలేమోని ప్రభాకర్ ఇంటి నుంచి పోలేదయాలు ఇంటి వరకు, చాకలి ఆడివమ్మా ఇంటి నుంచి గున్నల వీరేషం ఇంటి వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైవ్ పనులు, తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలోని పలువురు మంత్రి సబితాఇంద్రారెడ్డికి గొర్రె పిల్లను బహుమంతిగా అందజేశారు. అదేవిధంగా మంత్రి స్థానిక విద్యార్థులు, మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి గొర్రెపిల్లను బహుమతిగా అందజేస్తున్న స్థానికులు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



రావులపల్లిలోని ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**కొడంగల్,అగష్టు 26ప్రభాతవార్త**
కొడంగల్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సందర్శించారు.శనివారం కొడంగల్ మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు నూతనంగా ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలన్నారు.తహశీల్దార్ బి.విజయ్‌కుమార్ మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలోని 275 పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఫాం నెంబర్-6కు సంభందించి 1004, ఫాం నెంబర్-7కు సంభందించి 411 ధరఖాస్తులు రావడం జరిగిందన్నారు.అలాగే ఫాంనెంబర్-8కి సంభందించి 111 ధరఖాస్తులు అందడం జరిగిందన్నారు.అలాగే కొడంగల్ మండలానికి సంభందించి ఇప్పటివరకు ఫాం నెంబర్-6కు సంభందించి 199,ఫాం నెంబర్-7కు సంభందించి 1,ఫాం నెంబర్-8కి సంభందించి 15 ధరఖాస్తులు రావడంజరిగిందని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కుమార్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన



చౌదరిగూడ డాక్టర్స్ కాలనీలో పోచమ్మ, రేణుకాఎల్లమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ డాక్టర్స్ కాలనీలో శనివారం శ్రీపోచమ్మ, రేణుకా ఎల్లమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. అర్చకుల మంత్రోచ్చారణాలు, డప్పు కళాకారుల పాటల మధ్య అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్టించారు. డాక్టర్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ నూతనంగా పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ అమ్మవార్ల ఆయాలను నిర్మించారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మం త్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రిబ్బన్ కత్తిరించి దేవాలయాన్ని ప్రారంభించారు. కాలనీ అసోసియేషన్ నాయకులు డప్పు వాయిద్యాలతో మంత్రికి స్వాగతం పలికి అర్చకులు పూలదండ వేశారు. ఈసందర్భంగా మంత్రిని ప్రజాప్రతినిధులను ఆలయ నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో రోడ్డు సమస్యలను పరిష్కరించాలని స్థానికులు మం త్రికి తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీఎంఆర్ హెల్త్ సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, సర్పంచ్ బైరు రమాదేవి, ఎంపిటీసీ సభ్యులు నిరుడి రామారావు, పులకంటి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, వార్డు సభ్యులు మంద స్వామిదాస్, మంచాల సుధాకర్, బైరు లక్ష్మణ్‌గౌడ్, కౌన్సిలర్ అంజనేయులు, కాలనీ అధ్యక్షులు సెగ్యెం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఎంకర్ల రవికుమార్, ప్రధానకార్యదర్శి మాడిశెట్టి రవీందర్, సహాయ కార్యదర్శి పడకంటి అశోక్, రవి, దామోదర్‌రెడ్డి, విఘ్నేశ్‌గౌడ్, రాము, రాజ్యలక్ష్మి, అమృత తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలే మానవాళికి జీవనాధారం

-పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, విద్యార్థులు



హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో మొక్కలు నాటిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,పాల్గొన్న కమిషనర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త**
హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్సు స్కూల్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగ ఒక్క రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగ ఈ స్పోర్ట్సు స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ ఖాళీ స్థలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ స్కూల్ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో సుమారు 1000 నుంచి 1500మొక్కల వరకు నాటటానికి విద్యార్థులతో శ్రీకారం చుట్టినట్లు చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు తెలిపారు. విద్యార్థులు పలువురు పాల్గొని మొక్కలను నాటారు. తెలంగాణ ప్రభుత్వం హరితహారంకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుతో పాటు వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కమిషనర్ జైతురామ్‌నాయక్, మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ గణేశ్, శానిటేషన్ హరితహారం జవాన్స్ మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**ధారూరు,ఆగష్టు 26, ప్రభాతవార్త:** మనస్థాపంతో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటన సంబంధించి మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ధారూరు మండల పరిధిలోని స్టేషన్ ధారూరు కు చెందిన కల్లూరు డేవిడ్(23) ను గురువారం పరిగి మండలం బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్, మరికొంతమంది కొట్టడంతో డేవిడ్ తీవ్ర మనోవేదనకు గురైయ్యాడు. దీంతో డేవిడ్ అవమానంగా భావించుకుని శనివారం ఉదయం స్టేషన్ ధారూరు లోని మృతుడి ఇంటి ముందు ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు ధారూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతుడి తల్లి మాణిమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

# అంతరాష్ట్ర దొంగల మూఠా ఆరెస్టు .!

- మోర్‌లో చోరీ కేసును చేదించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన డిఎస్పీ శేఖర్‌గౌడ్




వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్

**తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు పోలీసులు అంతరాష్ట్ర దొంగల మూఠాను పట్టుకున్నారు. గత ఆగస్టు 21న తాండూరు పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్‌లో జరిగిన చోరీ కేసులను పోలీసులు చాకచక్యంగా చేదించారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. శనివారం డిఎస్పీ శేఖర్‌గౌడ్ మీడియాకు వివరాలను వెల్లడించారు. నిందితులు మరో ఆరు దొంగతనం కేసులలో నిందితులుగా ఉన్నట్లు డిఎస్పీ వివరించారు. కర్ణాటక రాష్ట్రం సేడం తాలుకా, కల్బుర్గి జిల్లా సీల్దార్ కోట్ గ్రామానికి చెందిన కొరుకు నవీన్(22), కుర్వ శ్రీనివాస్(23), సుగ్గాళ సంజీవ్(22), డబ్బా సంజీవ్(23)లు ఊళ్లో కూలీ పనులు, కుల వృత్తులు చేసుకుంటూనే గత కొన్నేళ్లుగా మూఠాగా ఏర్పాడి చోరీలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో నవీన్, శ్రీనివాస్, సంజీవులు ఈనెల 21న తాండూరు పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్‌లో చోరీకి పాల్పడ్డారు. షెట్టర్‌ను ధ్వంసం చేసి సూపర్ మార్కెట్‌లోకి చోరబడి లాకర్‌లో ఉన్న సుమారు 2లక్షల నగదుతో పాటు సెల్ ఫోన్‌ను దొంగిలించారు. మోర్ సూపర్ మార్కెట్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీఐ రాజేందర్‌రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ ముమ్మరం చేశారు. సీసీ పుటేజీతో పాటు టెక్నాలజీ సహాకారంతో నిందితులు కర్ణాటక రాష్టం వారిగా గుర్తించి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఎస్ఐ రావూఫ్ ఆద్వర్యంలో క్రైంపార్టీ పోలీసులు కర్ణాటకలో అనుమానితులుగా ఉన్న నిందితుల ఇళ్లపై దాడులు నిర్వహించి వారిన అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. అయితే, నిందితుల్లో నవీన్, శ్రీనివాస్, సంజీవ్, డబ్బా సంజీవ్‌లు కర్ణాటకలోని ముదేళ్లి పోలీస్టేషన్ పరిధిలో 2దొంగతనాలు, వికారాబాద్ జిల్లాలోని కోడంగల్ ప్రాంతంతలో మూడు చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని డిఎస్పీ శేఖర్‌గౌడ్ వివరించారు. కోడంగల్‌లో 1బట్టల దుకాణంలో బట్టలు, నగదు, బంగారు దుకాణంలో వెండి పల్లాలను, మొబైల్ షాప్‌లో సెల్ ఫోన్‌లను చోరీ చేశారని, ముదేళ్లిలో కిరాణా షాపులలో సుమారు రూ.15వేల నగదు చోరీ చేసినట్లు వెల్లడించారు. తాండూరులో మోర్ సూపర్ మార్కెట్‌లో జరిగిన చోరీలో నవీన్, శ్రీనివాస్, సంజీవ్ ముగ్గురు నిందితులు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని వారి వద్ద నుండి రూ.2లక్షల10వేల నగదు, మూడు సెల్ ఫోన్‌లు, రూ.40వేల విలువ గల బట్టల సామాగ్రి, ఇక లాప్‌ట్యాప్, రెండు వెండి పల్లాలు, మూడు జతల హెడ్ సెట్‌లు స్వాదీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. అదేవిదంగా నిందితులు ఉపయోగించిన రెండు బైకులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసు చేధింపులో చాకచక్యంగా వ్యవహారించిన సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ రావూఫ్, పోలీసు సిబ్బంది అంజద్, శివ, షబ్బీల్, సాయప్ప తదితరులను డిఎస్పీ అభినందిచారు. వారికి రివార్డులను కూడా అందజేస్తామని తెలిపారు.



నిందితుల నుండి స్వాదీనం చేసుకున్న నగదు, సామాగ్రి.

## చేవెళ్ల సభ సక్సెస్



భారీ కటౌంట్లు

**షాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
శనివారం చేవెళ్లలో జరిగిన దళిత,గిరిజన ప్రజాగర్జన భారీ బహిరంగ సభ విజయవంతమైంది. సభ ప్రాంగాణానికి చేవెళ్ల నియోజకవర్గంతో పాటు షాద్‌నగర్, రాజేంద్రనగర్ , వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్, మహేశ్వరం నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలు,నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కేవీఆర్ గ్రౌండ్ జనంతో కిక్కిరిసిపోయింది. ఈసమావేశానికి అధిక సంఖ్యలో జనం హాజరైనందున పీసీసీ నాయకత్వం ఆనందం వ్యక్తం చేశారు.

## ఆకట్టుకున్న కటౌంట్లు, బ్యానర్లు

చేవెళ్లలో జరిగిన దళిత,గిరిజన ప్రజాగర్జన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు పోటీ పడి భారీ ఎత్తున్న కటౌంట్లు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి వెంబడి ఎటుచూసిన భారీ కటౌంట్లు, ఫ్లెక్సీలే దర్శనమిచ్చాయి.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



నందిగామలో ఉర్దూమీడియం పాఠశాల నూతన భవన నిర్మాణానికి స్లాబ్ వేయిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

**నందిగామ ఆగస్టు26,ప్రభాతవార్త :**
మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ కృషితో నందిగామలో ఉర్దు మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం గర్వకారణమని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం నందిగామ మండల కేంద్రంలోని జడ్పిహైస్కూల్ ఆవరణలో ఎమ్మెల్యే నిధులు రూ.23లక్షలతో నిర్మిస్తున్న ఉర్దు మీడియం పాఠశాల భవన నిర్మాణానికి స్లాబ్ వేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ... అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మానవీయ కోణంలో ఆలోచించి అందరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని కోనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చింపోటి కృష్ణ గౌడ్,కాంట్రాక్టురు బిక్షపతి,మైనార్టీ నాయకులు ఎండి సలాం, రహిమత్ ఆలీ,షేక్ ఆఫీజ్,అహ్మద్ పాష,కరీం తదితరులు ఉన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు రూ.50వేల విరాళం



పోలీసులకు చెక్కు అందజేస్తున్న సర్పంచ్ వెంకటయ్య

**శంషాబాద్ ఆగస్టు26,ప్రభాతవార్త :**
పెద్దతుప్రా గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ చిటికెల వెంకటయ్య 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు.నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడే సిసి కెమెరాలను అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయడానికి శంషాబాద్ పోలీసులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి సిసి కెమెరాలు ప్రత్యేకతను తెలుపడంతో పాటు ఆయా గ్రామాల్లో అల్లర్లు గొడవలు జరగకుండా ఉండేందుకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు.ఇందులో భాగంగా పెద్దతుప్రా గ్రామంలో జరిగిన ఓ సమావేశంలో స్థానిక సర్పంచ్ చిటికెల వెంకటయ్య,తమ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు వీలుగా 50వేల రూపాయల విరాళాన్ని పోలీసులకు శనివారం అందజేశారు.

## పద్మశాలీల భవన నిర్మాణానికి బాలాజీ చేయుత



మోటర్‌ను ప్రారంభిస్తున్న బాలాజీ సింగ్

**మాడ్గుల,ఆగస్టు26,ప్రభాతవార్త:-**
మాడ్గుల మండల కేంద్రంలో పద్మశాలిల భవన నిర్మాణనికి నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ఠగూర్ బాలాజీ సింగ్ చేయుతనించారు.శనివారం తన సొంత డబ్బులతో వేయించిన బోరు మోటర్‌ను ఆయన ప్రారంచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం నేతకు తన సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు మన్న విష్ణునేత,వినోద్‌నేత, శివనేత,వెంకటయ్యనేత,చంద్రమౌళినేత,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 26,ప్రభాతవార్త:**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు ఆదివారం చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసల్దారు విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందుర్గు మండల కేంద్రంలోని జీఎం పటెల్ గార్డెన్‌లో చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చెక్కులను పంపిణి చేస్తారని ఆయన పెర్కొన్నారు.

## 29న క్రీడాకారుల ఎంపిక

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 26,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈ నెల29న ఆటల పోటిలు నిర్వహిస్తున్నట్లు పిఈటి లక్ష్మన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఎస్‌జిఎఫ్‌కు ఎంపిక చేసేందకు కమ్మడి, కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అండర్ 14, 17సంవత్సరాల విద్యార్థులు క్రీడలకు అర్హులని ఆయన పెర్కొన్నారు. ఈ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తాలుక స్థాయికి ఎంపిక అవుతారని ఆయన తెలిపారు. క్రీడల్లో మండల విద్యార్థులు పాల్గొనాలని ఆయన సూచించారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**మాడ్గుల,ఆగస్టు26,ప్రభాతవార్త:-**
కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా మాడ్గుల మండలంలోని నాగిళ్ల గ్రామాపంచాయితీలోని 100మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమీక్ష్యంలో ఆయన క్యాంప్ కార్యలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రి చేసి రైతు ప్రభుత్వని గెలిపించాలని ఆయన కోరారు.కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్,సర్పంచ్ రమేష్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్తయ్య,నాయకులు చెన్నయ్య,అంజయ్య, తిర్పతయ్య, చలమంద గౌడ్,అశోక్,మహేష్,కృష్ణ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పంతం ఐలయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఐలయ్య తన కుమార్తె పెళ్లి రోజే అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఐలయ్య మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్‌రెడ్డిలు శనివారం ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జంగయ్యగౌడ్, ఇంజమల్ల దాసు, కందికంటి రాందాస్, ముచ్చర్ల జంగయ్య, తెలుగుమళ్ల ప్రవీణ్, కొండాపురం జంగయ్య, నిట్టి బీరప్ప, కొండాపురం శ్రీశైలం, బర్ల శ్రీశైలం, యంజాల చంద్రకాంత్, మూలి రాకేష్, ఇంజమల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సల్వేంద్రిగూడలో మొక్కలు నాటుతున్న సర్పంచ్,తదితరులు



శంషాబాద్‌లో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు



జంగారెడ్డి గ్రామంలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు



మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్



తహసిల్దార్ షేక్ ముంతాజ్‌తో కలిసి మొక్కలు నాటుతున్న సర్పంచ్ లక్ష్మినరసింహారెడ్డి

# హరితహారం ..బంగారు తెలంగాణకు మణీహారం

**నందిగామ మండలంలో...**

**నందిగామ ఆగస్టు26,ప్రభాతవార్త :** చెయి చెయి కలిపారు..ప్రాణవాయువునిచ్చే మొక్కలు నాటి పలువురికి ఆదర్శంగా నిలిచారు.నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సల్వేంద్రి గూడ గ్రామంలో ముప్పవెంచర్‌లో గ్రామపంచాయతీ భూమిలో శనివారం సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచా యతీ పాలకమండలి సభ్యులు మొక్కలు నాటారు.ఇదివర లో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల కు కలుపు తీయించి పాదులు తవ్వి నీళ్లు పోశారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భర్త జింకల చంద్రశేఖర్,వార్డు సభ్యులు కల్వకోలు శేఖర్ గౌడ్,తోట మహేందర్,గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్,గ్రామస్థులు యాదయ్య,ప్రశాంత్, నర్సింహ్మ,రాజు, సంజీవ,కారోబార్ సూరి తదితరులున్నారు.

**శంషాబాద్ మండలంలో..**

**శంషాబాద్ ఆగస్టు26,ప్రభాతవార్త :** పచ్చదనంతోనే మన భవిష్యత్తు ముడిపడి ఉన్నదని ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి సూచించారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం వివిధ ప్రాంతాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్‌తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.భవిష్యత్తు మొత్తం పచ్చదనంపైన ఆధారపడి ఉంటుందని పచ్చని మొక్కలు వృక్షాలు ఉంటేనే మనం క్షేమంగా ఆరోగ్యంగా జీవించగలుగుతామని ఆమె అన్నారు.మన భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే గొప్ప సంపద వృక్షాలు అన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,ఏఈ నరేష్,శానిటేషన్,ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య,దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి ఆగస్టు26,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు కోటి మొక్కల కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో 750 మొక్కలను ముఖ్యఅతిథులు హాజరైన ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,ఎపిఓ కృష్ణ,పంచాయతీ కార్యదర్శి జానయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ సాలువయ్య,సర్పంచ్ ఎన్నం వరలక్ష్మి రాజేందర్‌లతో కలిసి నాటారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రమౌళి,వార్డుమెంబర్లు ,తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్ పురపాలికలో...**

**కొత్తూర్, ఆగస్టు 26. ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు తోడ్పడాలని కొత్తూర్ పురపాలిక చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ యాదవ్ తెలిపారు. కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తూర్ పురపాలిక పరిధిలోని 1వ వార్డు కుమ్మరిగూడలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, చంద్రకళ, మాధవిగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు బ్యాగరి యాదయ్య, మున్సిపల్ మేనేజర్ కుమార్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**కడ్తాల్ మండలంలో..**

**కడ్తాల్,ఆగస్టు 26 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలు మేరకు ఒకేరోజు కోటి మొక్కలునాటే వృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమంతో పాటు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నారన్నారు. కడ్తాల్ పట్టణ కేంద్రంలో గాంధి విగ్రహం దగ్గర గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి ఆరు మొక్కల పంపణీ శనివారం ఉదయం తహసిల్దార్ షేక్ ముంతాజ్‌తో కలిసి సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి ప్రారంభించారు.అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసిల్దార్ షేక్ ముంతాజ్, సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి మాట్లాడుతూ హరితహారం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 273.33 కోట్లు మొక్కలు నాటి, దేశంలోనే అత్యధిక మొక్కలు నాటిన రాష్ట్రంగా తెలంగాణ రికార్డులో నిలిచిందని వారన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు నరెందర్‌రెడ్డి, మల్లయ్య, బిక్షపతి, గణేష్‌గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు యాదగిరిరెడ్డి,రామచంద్రయ్య,మంకి శ్రీను,వెంకటయ్యగౌడ్, కార్యదర్శి రాఘవేందర్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# చైతన్యమైనా ప్రాంతంలో అసమర్ధ అభ్యర్థి

-కల్వకుర్తి టికెట్‌పై అధిష్టానం పునరలోచించాలి
-ఉద్యమంతో సర్వం కోల్పోయా
-తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నాయకులకు న్యాయం చేయలేకపోయా
-జడ్పీవైస్ చైర్మెన్ ఠాకూర్ బాలాజీ సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న బాలాజి సింగ్

**మాడ్గుల,ఆగస్టు26,ప్రభాతవార్త:-**
చైతన్యవంతమైన కల్వకుర్తి నియోజకవర్గంలో అసమర్ధమైనా ఎమ్మెల్యే అభర్ధిని ప్రకటించడం ఏమిటని నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ తెలంగాణ ఉద్యమ నాయకులు ఠాగూర్ బాలాజీ సింగ్ అన్నారు.శనివారం మాడ్గుల మండల కేంద్రంలో ఏర్పటు చేసిన విలేకర్ల సమావేశంలో తన అనుచరుతలో కలిసి మాట్లాడారు కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఫారంపై పోటిచేయనున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విషయంలో బిఆర్ఎస్ అధిష్టానం పునరాలోచించాలని అన్నారు.కల్వకుర్తి ప్రాంతం ఎంతో చైతన్య కలిగిన ప్రాంతమని వారికి నచ్చిన నాయకుడికే పట్టం కడతారని గతంతో ఎన్‌టీఆర్ లాంటి నాయకుడినే ఓడించిన ఘనత కల్వకుర్తి ప్రజలకు ఉందన్నారు.పక్క నియోజకవర్గలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే కల్వకుర్తి మాత్రం అసమర్ధమైన నాయకుడితో వెనుకబడి పోయిందని అన్నారు.డిండి,కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలలో భూములు కోల్పొయిన రైతులకు నేటికి డబ్బులు రాకపపోవడం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అసమర్ధతే అన్నారు.తాను కెనడా,జర్మని దేశాలలో సంపాదించిన డబ్బులు తెలంగాణ ఉద్యమం కోసం ఖర్చుచేసి సర్వం కోల్పియినట్లు అవేదనతో తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో తనతో పాటు ఉన్న నాయకులకు నియోజకవర్గంలో ఏ ఒక్క పదవి ఇవ్వకుండా అవమానపరిచారని అన్నారు.ఉద్యమా నాయకులకు నాయ్యం చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ అధిష్టానం బిఫారంపై పునరాలోచించారుంటే తన అనుచరుల అలోచన మేరకు ప్రజల పక్షణ ఉంటాన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు పగడాల రవి,నాయకులు సూదిని శ్రీనివాస్‌రెడ్డి,కొండల్‌రెడ్డి,మన్న విష్ణునేత, అచ్చయ్యగౌడ్,రాములు, చంద్రయ్య, దేవయ్య,ఆరోగ్యరెడ్డి,పల్లే జంగయ్య,రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆశవర్కర్ల ధర్నా



**తలకొండపల్లి ఆగస్టు26,ప్రభాతవార్త :**
ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆశావర్కర్లు ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆశవర్కర్లకు కనీసం వేతనం 18వేల రూపాయలను అందించాలని టిబి స్కాటమ్ డబ్బాలను ఆశాలతో మోపిచకూడదని టిబి లెప్రసి కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు నరసమ్మ రజిత,శ్రీదేవి,సుజాత,వెంకటమ్మ,శివజ్యోతి రాణిబాయ్,మహేశ్వరి శిల్ప చంద్రకళ చంప్లి,లక్ష్మీ,పద్మ పుష్ప,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారులు



ఆహారాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 26,ప్రభాతవార్త:**
జిల్లెడు చౌదరిగూడ మండలం ఇంద్రానగర్‌లో గల బాలుర గురుకుల పాఠశాలను మండల అధికారులు తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపిడిఓ మహేష్ బాబు, ఎంపిఓ విజకుమార్‌పాల్, ఎస్ఐ సక్రంలు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని వండే పద్ధతిని పాఠశాల ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెను ప్రకారం ఆహరాన్ని అందించాలని వారు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోజనం అందించాలని, విద్యాలో నాణ్యత ఉండాలని వారు పెర్కోన్నారు.

## సాదాసీదగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

**కొత్తూర్, ఆగస్టు 26. ప్రభాతవార్త :**
మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేసి అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కొత్తూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో గ్రామాల అభివృద్ధిపై చర్చ జరిగింది. ఈసందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.... గ్రామాలు అభివృద్ది చెందేందుకు ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు తమవంతు కృషిగా పనులను నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కరెంట్ ఏఈ దృష్టికి తీసుకొచ్చారు. కరెంట్ సమస్యలు ముఖ్యంగా రైతులు కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నాయని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి తీసుకెళ్లాడం జరిగింది. రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు.

## వాసుదేవ్‌పూర్ తండా సర్పంచ్ పాత్లవత్ చంది మృతి

**కడ్తాల్,ఆగస్టు 26 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం వాసుదేవ్‌పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పాత్లవత్ చాంది (70) శనివారం తెల్లవారుజామున గుండుపోటుతో మృతి చెందారు. ఆమె మరణవార్త తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ, ఎంపిటిసి సభ్యులు లచ్చిరామ్ నాయక్, రమేష్‌నాయక్, బిచ్చనాయక్, ఏఎంసి డైరెక్టర్ లాయక్ అలీ, ఎంపిడిఓ రామకృష్ణ,నేతలు, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



సర్పంచ్ చాంది మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

# కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా ఉండాలి

-మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి

**తలకొండపల్లి ఆగస్టు26,ప్రభాతవార్త :**
మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని సంగాయిపల్లి గేట్ సమీపంలో మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...మండలంలోని కార్యకర్తలు అందరూ ఇతర పార్టీల నాయకుల ప్రలోభాలకు గురికాకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి శాసనసభ అభ్యర్థిగా త్వరలో మంచి నాయకుడు వస్తాడని ,అప్పటివరకు సమయమనం పాటించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను జాగృతం చేయాలని ఆయన సూచించారు.అంతకు ముందు మాట్లాడిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని ప్రకటించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ,తమకు ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనే విషయం తెలియక కార్యకర్తలందరూ చెదురు మధుర అవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తపరిచారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా పనిచేసిన ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఇటివల తరచుగా ఢిల్లీలో బాధ్యతలు ఉండడంతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవమేనని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకునేందుకు అదిష్టానం త్వరలో నియోజకవర్గానికి అభ్యర్థిని ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పట్టించుకునే వాడు లేక ఆయా గ్రామాల కార్యకర్తలు ఇబ్బందులకు గురైనట్లు ఆవేదన వ్యక్తపరిచారు.పార్టీ కోసం పని చేయని వారికోసం పార్టీ మద్దతిచ్చిన గెలుపొందిన తర్వాత వారు తమ స్వలాభాల కోసం కాంగ్రెస్ పార్టీని తుంగలో తొక్కారని మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పార్టీ కోసం పనిచేసే వారికి టికెట్ ఇచ్చి కార్యకర్తలను కాపాడుకునే విధంగా అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని పలువురు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,మండల నాయకులు శ్రీనివాస మూర్తి,డేవిడ్ వెంకటయ్య,రాహుల్,సేవాదళ్ అధ్యక్షుడు దశరథ్,జనార్ధన్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు విష్ణు గౌడ్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ అప్పలనాయుడికి వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

**షాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపారు. శనివారం షాబాద్ తహసీల్దార్ అప్పలనాయుడికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆశా కార్యకర్తల శ్రమను ప్రభుత్వం దోచుకుంటుందని, వెంటనే వారికి 18 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలపై పనిభారం విపరీతంగా పెరిగిందని, శ్రమకు తగిన వేతనం ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఆశా కార్యకర్తల శ్రమను గుర్తించాలని, లేకుంటే రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నరసింహా , కృష్ణవేణి, మాధవి, జయమ్మ, మంజుల, రాణి, రజిత, సరిత తదితరులు ఉన్నారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

**ధారుర్ ఆగస్టు26,ప్రభాతవార్త :**
బైక్ అదుపు తప్పి గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు.ఈ సంఘటన మండల పరిధి బాచరం గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పెద్దేముల్ మండల కందనెల్లీ గ్రామానికి చెందిన రాఘవేందర్ (24) వికారాబాద్ నుండి స్వగ్రామం అయిన కందనెల్లి వెళ్తుండగా మండల పరిధిలోని బాచారం మూలమలుపులో అదుపుతప్పి గుంతలో పడి మృతి చెందాడు.అతివేగం అజాగ్రత్తలు ప్రమాదానికి కారణం అని నిర్ధారించారు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు



గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ ఎక్కిస్తున్న బ్లూ కోట్స్ కానిస్టేబుల్, సిబ్బంది

**యాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త**
యాచారం బ్లూకోట్స్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ కిందపడడంతో గాయపడ్డాడు. విషయాన్ని గుర్తించిన బ్లూకోట్స్ కానిస్టేబుల్ జగన్, హోంగార్డు అయిలయ్యలు చేరదీశారు. 108 అంబులెన్స్‌కు సమాచారం అందజేసి క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పోలీసుల సేవలను గమనించిన ప్రయాణీకులు, మండల ప్రజలు వారిని అభినందిస్తున్నారు.

## మేఘాలో ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు

**ఘట్‌కేసర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవడం ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని నేషనల్ ఇంఫార్మటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) సీనియర్ డైరక్టర్ (ఐటీ) డాక్టర్ పి.గాయత్రీ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని మేఘా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు 2023 ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఇంఫార్మటిక్స్ సెంటర్ సీనియర్ డైరక్టర్ డాక్టర్ పి.గాయత్రీ విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా ఉన్నత స్థాయిలో ఉంటారని తెలిపారు. సమాజానికి మేలు చేసే విధంగా తమ వృత్తి ఉద్యోగాలను నిర్వహించాలని ఆమె సూచించారు. బిటెక్ పూర్తి చేసిన విద్యార్థినులకు పట్టాలను గాయత్రీ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కళాశాల వైఎస్‌చైర్‌పర్సన్ కసిరెడ్డి మాలతీరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ నాగం సంజనరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వేణుగోపాల్, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులవృత్తుల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

### -కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ చెరువులో చేపపిల్లలను వదులుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 26. ప్రభాతవార్త :** ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం కులవృత్తులకు సీఎం కేసీఆర్ ప్రాముఖ్యత కల్పించి, కులవృత్తి దారుల అభ్యున్నతికి విశేష కృషి జరుగుతున్నదని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని పెద్ద చెరువులో శనివారం 2.83 లక్షల చేపపిల్లలను మంత్రి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడమే కాకుండ కులవృత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు చెరువులన్ని నిండికుండలా మారాయని, మత్స సంపద విపరీతంగా పెరిగిందన్నారు. మత్సకారుల సంక్షేమం కోసం ప్రభుత్వమే ఉచిత చేప పిల్లలను అందించడం దేశంలో ఎక్కడా లేదని, అది తెలంగాణ ప్రభుత్వానికే సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధికారిని పూర్ణిమ, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డివో విజయ కుమారి



**చౌడపూర్ ఆగస్టు26,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలో శనివారం పలు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డివో విజయకుమారి సందర్శించారు. వారు మాట్లాడుతూ....18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ నమోదు విధి విధానాలపై బిఎల్‌ఓలకు పలు సూచనలు అందించారు. ఓటర్ కార్డు ,చిరునామాల మర్పు, పోలింగ్ బూత్ మార్పు చేసుకోవడానికి బిఎల్‌ఓలను సంప్రదించాలని తెలిపారు. మండల తహసీల్దార్ ప్రభులు ఆధ్వర్యంలో విఠలాపూర్ ,మరికల్, కొత్తపల్లి గ్రామాలలో ఓటర్ నమోదుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రభులు, సీనియర్ అసిస్టెంట్ వెంకటగిరి, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్‌ఓలు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



పార్టీలో చేరుతున్న నాయకులకు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ఆగస్టు 26, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతుండటంతో రాష్ట్ర అభివృద్ధిని చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం షాద్‌నగర్ నియోజకవర్గం చౌలపల్లి, నాగులపల్లి, చౌదరిగూడ తదితర గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో ఆయన స్వగృహమైన ఎక్లాస్ ఖాన్‌పేటలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తున్నారని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత ప్రతి పల్లె అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి తిరుపతిరెడ్డి పరామర్శ

**దౌల్తాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల పరిధిలోని కుప్పగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు మహేశ్వర్‌రెడ్డి ఇటీవలే హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి శనివారం ఆయన కుటుంబాన్ని పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. పార్టీ తరపున అన్నీ విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మండల నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బాబుమీయా అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో సంతాపం తెలిపి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

**దౌల్తాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని దౌల్తాబాద్ మండల ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్ తెలిపారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మైపాల్‌రెడ్డి తదితరులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శిరీషరమేశ్, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

#### -జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**బొంరాస్‌పేట్, ఆగస్టు26, ప్రభాతవార్త :** ఆక్టోబర్ 1వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండే యువతి, యువకులు, ఓటు హక్కు నమోదు చేసుకోని వారు ఓటు హక్కు కోసం నమోదుచేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామపంచాయతీలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్ధార్ వెంకటేష్‌తో కలిసి బిఎల్‌ఓల ఓటు నమోదు కార్యక్రమంను పరిశీలించారు. ఈ నెల 26,27 ,సెప్టెంబర్ 2,3తేదిలలో ప్రత్యేకంగా బిఎల్‌ఓల అధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఓటరు లిస్టులో పేరులేని వారితోపాటు కొత్తగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవేన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రంను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



మున్సిపల్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమంలో మున్సిపల్ చెర్మేన్, అదనపు కలెక్టర్



.మొక్కలు నాటుతున్న అధికారులు.



మొక్కలు నాటుతున్న మండల ప్రత్యేక అధికారి

# మొక్కలు జీవకోటికి ప్రాణాదారం

**కొడంగల్ మున్సిపల్‌లో..**

**కొడంగల్, అగస్టు 26ప్రభాతవార్త :** మొక్కలు జీవకోటికి ప్రాణాదారమని, ఇందుకుగాను ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని మున్సిపల్ చెర్మేన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని నర్సరీల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌తో కలిసి మొక్కలు నాటే కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు... ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకో వాలన్నారు. అలాగే మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్ మొక్కలు నాటే కార యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో..**

**బొంరాస్‌పేట్, ఆగస్టు26, ప్రభాతవార్త :** తెలంగాణకు హరిత హరం కార్యక్రమంలో భాగంగా బొంరాస్‌పేట్ మండలంలోని ఆడవి ప్రాంతంలో శనివారం ఒక్కరోజే 30వేల మొక్కలను నాటడం జరిగిందని డిఎల్‌పిఓ శంకర్ నాయక్ తెలిపారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మొక్కలను నాటాలని అయన సూచించారు. బోట్లోనితాండ గ్రామపంచాయతీ పరిధిలో మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్, ఎంపిడిఓ పాండు నాయక్, ఎఓ తిప్పేస్వామీ, ఎపిఓ మల్లికార్జున్, ఆడవిశాఖ సిబ్బంది, గ్రామాల సర్పంచ్‌లు, యువకులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో...**

**పెద్దేముల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మొక్కలు సకల జీవ కోటికి ప్రాణధారమని మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి అన్నారు. హరితహరంలో భాగంగా పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, పాషపూర్, రుద్రారం, గొట్లపల్లి, రెగొండి, రుక్మాపూర్ తదితర గ్రామాలలో యంపిపి టి.అనురాధ రమేష్‌తో కలిసి ఆమే మొక్కలు నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మానవమనుగడకు చెట్లు ఎంతో ముఖ్యమని అందుకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, ఉపాధిహామి ఏపిఓ లక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మట్ట బాగ్యలక్ష్మి, భరత్, యంపిటిసి సురేఖ, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాణి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎఫ్‌ఓ మమత, ఉపసర్పంచ్ మల్‌రెడ్డి, నాయకులు మట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కెసిఆర్ నక్కజిత్తులు చెల్లవు.!

- 9ఏళ్ల పాలనలో తెలంగాణకు ఒరిగిందేమి లేదు
- తాండూరులో అభివృద్ధి శూన్యం
- పదవుల కోసం ఏకమైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ
- తాండూరులో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం
- బళ్లారీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్ యేచరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు.

**తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నక్కజిత్తుల ఆటలు ఇక చెల్లవని కర్ణాటక రాష్ట్రం బళ్లారీ ఎమ్మెల్సీ సతీష్ యేచరెడ్డి అన్నారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. గత 8 రోజులుగా తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించిన బీజేపీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రవాస యోజన ముగింపు సందర్భంగా శనివారం తాండూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకుల సమావేశంలో బళ్లారీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్, రైల్వే పీఏసీ మెంబర్, రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర పథకాలను పక్కదారి పట్టిస్తూ రాష్ట్ర పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలను మభ్యపెట్టేందుకు సంక్షేమ పథకాల పేరుతో మరోసారి మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. గత తొమ్మిదేళ్లగా రైతులకు చేయని రుణమాఫీ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అంటూ ప్రశ్నించారు. బీసీ బంధు, దళితబంధు, గృహాలక్ష్మి తదితర పథకాలతో ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గృహలక్ష్మి పథకానికి మూడు రోజులు గడువు ఇచ్చి.. మధ్యం టెండర్లకు 25రోజులు గడువు ఇవ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. మధ్యంపై వచ్చే ఆధాయంపై ఉన్న శ్రద్ధ, అభివృద్ధిపై చూపకపోవడం దురదృష్టకరమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. తాండూరు ప్రాంతంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని అన్నారు. ఎక్కడ చూసిన రోడ్డు గుంతలమయంగా మారాయన్నారు. 9ఏళ్లుగా బైపాస్ రోడ్డు నిర్మాణంలోనే ఉందని, 100మీటర్లుగా విస్తరించాల్సిన జాతీయ రహాదారి కుదించారని అన్నారు. తాజాగా ఇన్యాళ్లు చొక్కాలు పట్టుకొని కొట్టుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు పదవులకోసం ఏకమయ్యారని విమర్శించారు. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి మంత్రి పదవి కోసం మరోసారి తాండూరు ప్రజలను, కార్యకర్తలను మోసం చేశారని అన్నారు. నమ్ముకున్న కార్యకర్తలను మోసం చేయడంతో అందరు బీజేపీ వైపు చూస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తాండూరులో బీజేపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి యు.రమేష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణగౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత, సీనియర్ నాయకులు నరేష్ మహారాజ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్, అసెంబ్లీ ఇంచార్జ్ రజనీకాంత్, నాయకులు పూజారీ పాండు, కౌన్సిలర్ బాలప్ప, వివిద మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు : తహసీల్దార్ కిషన్

**పెద్దేముల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు లాంటిదని, ఓటు హక్కు దేశం దిశ దశను మార్చే అస్త్రమని తహసిల్దార్ కిషన్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని ఇందూరు, ఆత్కూర్, గిర్మాపూర్, హన్మాపూర్ తదితర గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను ఆర్ఐ రాజురెడ్డితో కలిసి సందర్శించి, అందుకు తగిన కనీస సౌకర్యాలు, వసతులు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ సందర్బంగా తహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ భారతదేశంలో ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రలోభాలకు గురికాకుండా ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం ద్వారా ప్రభుత్వం ఎంపిక చేయబడుతుందని, అందుకు ప్రతిఒక్కరు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. ప్రజలకు కావాలసిన ప్రభుత్వాన్ని ఎంపిక చేసుకునేందుకు ఓటు హక్కు ఎంతో ఉపయోగపడుతుందని, అందుకు ప్రతిఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని అన్నారు.

## మానసిక ఒత్తిడిని అధిగమించడానికి అధ్యాత్మికం ఎంతో దోహదం

### -జికెఎంఆర్ పౌండేషన్ సభ్యులు లక్ష్మికాంత్‌రెడ్డి



పెద్దేముల్ భజన పోటిలలో పాల్గొన్న మంబాపూర్ భజన మండలి

**పెద్దేముల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మానసిక ఒత్తిడిని అధిగమించడానికి అధ్యాత్మికం ఎంతో దోహదం చేస్తుందని జికెఎంఆర్ పౌండేషన్ సభ్యులు కె,లక్ష్మికాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని శంభు లింగేశ్వర ఆలయంలో మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తండ్రి స్వర్గీయ జస్టిస్ కొండా మాధవరెడ్డిపౌండేషన్ అధ్వర్యంలో చెవెళ్ళ పార్లమెంటు స్థాయి భజన పోటిలు నిర్వహించారు. ఈ పోటిలలో జనగాం, మంబాపూర్, కందనెల్లి, బండమీదిపల్లి, పెద్దేముల్ భజన మండలి టీంలు పాల్గొన్నాయి, ఈ సందర్బంగా జెకెఎంఆర్ పౌండేషన్ సభ్యులు కొండా లక్ష్మికాంత్‌రెడ్డి, కొండా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగియుండాలని అన్నారు. ప్రతి ఒక్కరు కొంత సమయమైన ద్యానమునకు కేటాయించి భగవంతుని స్మరించుకోవాలని అన్నారు. సంగీతం ద్వారా మనిషికి, మనసుకు ఎంతో ఆహ్లాదంగా ఉంటుందని అన్నారు. భగవంతుని కరుణ, కటాక్షాలు పొందటానికి భజనలు, కీర్తనలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. సంగీతానికి చలించని వాడు శిలతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెకెఎంఆర్ పౌండేషన్ సభ్యులు సి,దయాకర్‌రెడ్డి, యం,రాఘవరెడ్డి, ఆలయ ధర్మకర్త నరేష్‌రెడ్డి, మాజీ యంపిటిసి విద్యాసాగర్, మండల బిజేపి పార్టీ అధ్యక్షులు సందీప్‌కుమార్, సోషల్ మీడియ కన్వీనర్ యాదయ్యగౌడ్, డివై నర్సిములు, ఆనందచారీ, భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజలు

### -పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం కొర్రెములలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమాలకు శనివారం ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి రాక సందర్భంగా ఘనంగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మంత్రి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తదితరులు మంత్రికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ దేవాలయాలు భక్తిప్రపత్తులను పెంపొందిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రార్థన మందిరాలకు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్ గౌడ్‌తో పాటు స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు వినోద, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, పంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు డి. ఆంజనేయులు, యెరుకల దుర్గారాజు గౌడ్, యు.సునీత, పర్నాటి బాబు, మాటూరి సుష్మ, జి. లక్ష్మిమన్యం, కోళ్ల ఈశ్వరియాదగిరి, కట్టబార్గవి, జి. బాస్కర్, జువ్వస్వామి, వంగాల అరుంధతి, నాయకులు బొడ్డు నాగార్జున, బైరు రాములు గౌడ్, ఒరుగంటి కవిత, బైనగారి నాగరాజు, టి. మహేంద్రచారి, సిహెచ్. భద్రారెడ్డి పాల్గొన్నారు.



కొర్రెములలోని శ్రీమహాంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి తదితరులు.

## ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేలు వేతనం ఇవ్వాలి



తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

**యాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి చందు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ఆశా వర్కర్ల ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 18 వేలు ఇవ్వాలని, టిబి, స్యూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదన్నారు. టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించాలని, కనీస వేతనం నెలకు రూ. 18 వేలు ఇవ్వాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ వివిధ సర్వేలు చేస్తే వాటికి అదనంగా వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గరిష జంగమ్మ, మమత, ముక్తాభాయి, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌసియా, అలివేలు, రమాదేవి, మంజుల, స్వరూప, లలిత, గోవిందమ్మ, బేగం, ప్రమీల, వైదేహి, బాలమణి, శోభారాణి, గిరిజ, సువర్ణరాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూ. తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి ఎదగాలి : జడ్పిటిసి

**షాద్‌నగర్, ఆగస్టు 26, (ప్రభాతవార్త) :** నేటి విద్యార్థులు చదువులో రాణించి ప్రతి ఒక్కరు ఉన్నతమైన స్థాయిలో స్థిరపడాలని ఫరూఖ్ నగరన మండల జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఫరూఖ్ నగరన మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విదానయర్థులకు ప్రతిభ పేపర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు మంచిగా చది వి ఉన్నతమైనా స్థానాల్లో స్థిరపడితేనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు నిజమైనా సంతోషమని ఆయన అన్నారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి వార్షిక పరీక్షల్లో మెరుగైనా ప్రతిభ కనబర్చాలనే లక్ష్యంతోనే ఈ ప్రతిభ పేపర్లను పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు. ఫరూఖ్‌నగర్, కొందుర్గు మండలాల్లోని విద్యార్థులకు ప్రతి రోజు 1750 ప్రతిభ పేపర్స్‌ను అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎంఈఓ శంకర్ రాథోడ్, గ్రామ సర్పంచి అమృతమ్మ నర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీ లావణ్యఆశోక్‌రెడ్డి, ఉప సర్పంచి రాజు, గ్రామ నేతలు ఆశోక్‌రెడ్డి, తుప్పరి శేఖర్, దొడల శేఖర్‌యాదవ్, ఖాజాజమోయినోద్దీన్, పాఠశాల ఇంఛార్జీ ప్రధానోపాధ్యాయుయలు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రతిభ పేపర్స్‌ను అందజేసిన జడ్పీటీసీ, తదితరులు.

## నిరుద్యోగ యువతియువకులకు ఉద్యోగ అవకాశాలు



నియామకం పత్రం అందిస్తున్న కాసాని వీరేష్

**దోమ.ఆగష్టు 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో నిరుద్యోగ యువతియువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్య దర్శి, కాసాని పౌండేషన్ చైర్మెన్, కాసాని వీరేష్, దోమ మండల తెలుగుదేశంపార్టీ అద్యక్షులు విజయబాస్కర్‌గౌడ్ తెలిపారు. శనివారం నాడు పర్గిలోని శారద గార్డెన్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతియువకులు ఉపాది పొందడం కోసం జాబ్‌మేళా కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ జాబ్ మేళాలో దేశ, అంతర్జాతీయ స్తాయిలోని పేరుగాంచిన 100 కంపెనీలు పాల్గోన్నట్లు తెలిపారు. పదవతరగతినుండి బిటెక్ చేసిన 1600 మంది నిరుద్యోగ యువతియువకులు హజరయ్యారని అన్నారు. వీరిలో 782 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆయా కంపెనీల నుండి నియామకం పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశంపార్టీ సాంస్కృతిక కళావిబాగం అద్యక్షులు చంద్రహాస్, తెలుగుదేశం నాయకులు బాలముకుందం, మాణిక్యం, ముకుందవెంకటేశ్, శ్రీశైలం, బాబు, మాసయ్య, వివిద కంపెనీ ప్రతినిదులు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజాగర్జన సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



చేవేళ్ల ప్రజాగర్జన తరలిన చౌడపూర్ మండల కాంగ్రెస్ నాయకులు



చేవేళ్ళ ప్రజాగర్జనకు బయలుదేరుతున్న మండల కాంగ్రెస్ నాయకులు

**చౌడపూర్ మండలంలో...**

**చౌడపూర్ ఆగస్టు26, ప్రభాతవార్త :** చేవెళ్లలో నిర్వహించిన దళిత, గిరిజ ప్రజాగర్జన బహీరంగ సభకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. అశోక్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరవుతున్న దళిత గిరిజ ప్రజాగర్జన సభకు, జిల్లా డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడపూర్ మండల కేంద్రం వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో బయలుదేరామని ,కాంగ్రెస్ పార్టీ విజయానికి శ్రమిస్తామని తెలిపారు.

**పెద్దేముల్ మండలంలో...**

**పెద్దేముల్, ఆగస్టు 26, ప్రబాతవార్త:** రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొండాపురం గోపాల్ అన్నారు. శనివారం చెవేళ్ళలో నిర్వహించిన ప్రజాగర్జనకు టీపీసీసీ ప్రదానకార్యదర్శి ధారాసింగ్ నేతృత్వంలో టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి రియాజ్‌తో కలిసి మంబాపూర్‌లో జెండా ఊపి బయలుదేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు. రానున్న ఎన్నికలలో సిఎం కేసిఆర్ సర్కార్‌కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ప్రదానకార్యదర్శి కోళ్ళ గోపాల్, నాయకులు నాగులపల్లి శేఖర్, పురుషోత్తం, ఇందూరు చందు ఆయా గ్రామాల కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**కొడంగల్ నియోజకవర్గంలో...**

**కొడంగల్, అగస్టు 26ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో చేవేళ్ళలో నిర్వహించిన భహిరంగ సభకు కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకరక్తలు భారీ ఎత్తున తరలివెళ్ళారు. శనివారం చేవెళ్ళలో టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి అద్వర్యంలో నిర్వహిస్తున్న భహిరంగ సభకు ఏఐసీసీ అద్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ముఖ్య అతిధిగా హజరవుతున్న సభకు కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అద్వర్యంలో నియోజకవర్గంలోని కొడంగల్, కోస్గీ, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, మద్దూర్, కొత్తపల్లి, దుద్యాల, గుండుమాల్ తదితర మండలాల నుంచి వివిధ వాహనాల్లో కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈసందర్భంగా కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చేవేళ్ళ సభకు తరలివెళ్ళిన వారిలో పీసీసీ ప్రతినిధులు ఎండీ.యుసూఫ్, వార్ల విజయ్‌కుమార్, కొడంగల్ నయ్యూం, సోమశేఖర్, దాము, నర్సిములుగౌడ్, రాజేష్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, వెంకట్రావ్, వీరణ్ణ, బి.వెంకట్‌రెడ్డి, నాగులపల్లి నరేందర్ తదితరులున్నారు.

**బొంరాస్‌పేట్ మండలం నుండి..**

**బొంరాస్‌పేట్, ఆగస్టు26, ప్రభాతవార్త :** ఈ నెల 26వ తేది శనివారం ఎఐసీసీ అధ్యక్షులు మల్లీఖార్జున్‌ఖార్గే, టీపిసీసీ అధ్యక్షులు ఎంపి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యనాయకుల అధ్వర్యంలో చేవేళ్లలో నిర్వహించే ప్రజాగర్జన సభకు బొంరాస్‌పేట్ మండలం మంహతీపూర్ గ్రామసర్పంచ్ మహిపాల్ కాంగ్రేస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యాలో తరలి వెళ్ళారు. ఈసభలో దళిత, గిరిజన రిక్లరేషన్‌ను ప్రకటించడం జరుగుతుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



చేవేళ్ళ సభకు తరలివెళ్తున్న కాంగ్రేస్ నాయకులు



ప్రజాగర్జన సభకు వెళ్లిన నాయకులు.